సాక్షి

రు. ఇందులో మొబైల్ ల్యాబ్, ఐసీయూతోపాటు   తెలిపారు.

జిల్లా వా

# విజ్ఞాన్ యూనివర్సిటీకి లైఫ్ సేవర్ అవార్డు




అవార్డు అందుకుంటున్న రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు

**చేబ్రోలు:** వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీకి వరుసగా 7వ సారి లైఫ్ సేవర్ అవార్డు లభించినట్లు వీసీ కార్యాలయం ప్రతినిధులు గురువారం తెలిపారు. గుంటూరులోని తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్‌కు ఒక ఏడాది కాలంలో విజ్ఞాన్ యూనివర్సిటీ నుంచి ఎక్కువ మంది విద్యార్థులు రక్తదానం చేసినందుకు గాను యూనివర్సిటీలోని ఎన్ఎస్ఎస్ విభాగంలోని యూఈఏసీ (యూనివర్సిటీ ఎక్స్టెన్షన్ యాక్టివిటీ కౌన్సిల్)కు లైఫ్ సేవర్ అవార్డు అందించింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం విజ్ఞాన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్‌కు తలసేమియా నీడ్స్ బ్లడ్ సెంటర్ ప్రెసిడెంట్ శ్రీధర్ ప్రశంసా పత్రంతో పాటు అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా తలసేమియా నీడ్స్ బ్లడ్ బ్యాంక్ ప్రెసిడెంట్ శ్రీధర్ మాట్లాడుతూ 'రక్తదానం చేయండి- జీవితాన్ని కాపాడండి'అనే ఉద్దేశ్యంతో విజ్ఞాన్ యూఈఏసీ టీం సభ్యులు, విద్యార్థులు ఆపత్కాలంలో ఎంతోమందికి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడుతున్నారని కొనియాడారు. రక్తదానం వల్ల ప్రమాదంలో ఉన్న ఎంతో మందిని నేడు వైద్యులు బతికించగలుగుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, యూఈఏసీ టీం సభ్యులు పాల్గొన్నారు.

## మంగళగిరి వాసికి బహుముఖ ప్రజ్ఞాశాలి అవార్డు

Date: 21/04/2023, Edition: Guntur(Guntur Main), Page: 12
Source : https://epaper.sakshi.com/